# చిన్న పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు.. డాక్టర్ టి.సాయి భార్గవ్



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** చిన్న పిల్లలకు సంబంధించి తమ వద్ద ఉన్న వైద్య సేవలను ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్ భార్గవ్ పిల్లల ఆసుపత్రి చిన్న పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ టి సాయి భార్గవ్ తెలిపారు.

**ఇక్కడ అందించే వైద్య సేవలు :** జ్వరం, జలుబు, దగ్గు, ఆయాసం, వాంతులు, విరోచనాలు, పచ్చకామెర్లు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, ఫీట్స్, ప్రిటర్మ్ అండ్ లోబర్త్ వైట్ బేబీస్, వార్మర్, ఫోటో తెరపి , ఎన్ ఐ సియు, వ్యాక్సినేషన్ , 24ఇ7 న్యూ బార్న్ (నవజాత శిశువు), పీడియాట్రిక్ ఎమర్జెన్సీ, గ్రోత్ అండ్ డెవలప్మెంట్ మానిటరింగ్, డైటరీ కౌన్సిలింగ్, నెబులైజేషన్. 24 గంటలు ఫార్మసీ, ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉందని మేనేజ్మెంట్ అంబడిపుడి ప్రసాద్ తెలిపారు.


సేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






బుధవారం 27, నవంబర్ 2024 | 8 పేజీలు






# గిరి పుత్రులకు ఆయనే అండ దండ

- విద్య వైద్యం అందించడమే ఆయన లక్ష్యం
- బంజారుల బతుకుల్లో వెలుగు నింపుతున్న తేజం
- సేవయే ఆయన నైజం
- అనాగరిక జీవితాలకు వెలుగులు పంచిన మార్గదర్శి

**రేగళ్ల పెద్ద తండాకు చెందిన కాంట్రాక్టు ఉపాధ్యాయుడు, కాల్లి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు "గుగులోత్ రూప్లానాయక్"**

**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మెజార్ న్యూస్ )-** అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరి పుత్రుల సంక్షేమమే ఆయన లక్ష్యం బతుకు జీవుడా అంటూ అడవి బాట పట్టిన బంజరుల భవిష్యత్తు కోసం అలుపెరిగిన పయనం అతనిది. అనాగరికత జీవితాలకు నాగరికతను నేర్పిన ఆయన ఆలోచన అడుగులు అడవిని నమ్ముకుని జీవిస్తున్న గిరి పుత్రులకు విద్య వైద్యం, ఉపాధి, వ్యవసాయం అందించాలనే సంకల్పం అతనిది. నాది అనే స్వార్థాన్ని వీడి మన అందరిదీ అని నమ్మకాన్ని పెంచి గిరి పుత్రుల భావితరాల భవిష్యత్తు కోసం అనునిత్యం శ్రమిస్తున్న అవుతున్నాయి. తండా అంటేనే గొడ్డు గోదా, ఆవు మేక పూరిపాక చాలీచాలని బతుకులు మెతుకుల కోసం నిశ్యం ఆరాటపడే జీవితాలు ఆయన కళ్ళారా చూశాడు. రేగళ్ల పెద్ద తండాలో రైతు కుటుంబమైన పూల్యా, కమలకు ఉన్న నలుగురు కొడుకులలో చిన్నవాడైన గుగులోతు రూప్లానాయక్ చదువుల్లో పట్టభద్రుడుగా పూర్తిచేసుకుని తన కుటుంబాన్ని సాకుతూ మరోవైపు ఆ ఊరి జనం కోసం ఊతమిచ్చే అతి సామాన్యులలో ప్రధానమైనవాడు.


8వ పేజీలో...




- సంవత్సర కాలంగా వెలగని వీధిలైట్లు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
- గ్రామస్తుల విన్నపాలు గంగపాలు



# అంధకారంలో... ఆదివాసీ గ్రామం





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల మండలం బోదనెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొర్కటపాడు గ్రామం పొద్దుపోతే అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామం అంధకారంలో ఉందనుకుంటే పొరపాటే. కేవలం గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల గ్రామంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధిలైట్లు ఏర్పాటు చేయమని కార్యదర్శికి ఎన్నిసార్లు విన్నవించినా తమ విన్నపాలు గంగపాలు అయ్యాయే తప్ప వీధిలైట్లు ఏర్పాటు చేయలేదని కొర్కటపాడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


2వ పేజీలో...




రైతులతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ ఆనంద్ బాబు



# ధాన్యం గోల్మాల్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** రైతు పండించిన పంటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ బోనస్తులు ఇస్తుంటే కొందరు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతు వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన ధనాన్ని నకిలీ రైతుల పేరుతో అదే కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముతున్న ముఠా గుట్టు రట్టయింది . సాక్షాత్తు స్థానిక ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రంగంలోకి దిగి రైతులకు భరోసా కల్పించేలా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు.

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ చేతివాటం ప్రదర్శిస్తున్న దళారులు.
- దళారికి గని బ్యాగులు ఎక్కడి నుంచి వచ్చాయి...?
- అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఆదేశం : ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు


2లో

# అంధకారంలో ఆదివాసీ గ్రామం

మొదటి పేజీ తరువాయి




అటవీప్రాంత గ్రామం అయినందున పాములు, తేళ్ళు, విష పురుగుల సంచారం అధికంగా ఉంటుందని, వీధిలైట్లు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ఇంటి బయటకు రావాలంటేనే భయపడుతున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఇవ్వడమే తప్ప గ్రామంలోని సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే వర్షాకాలంలో కూడా వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించలేదని తెలిపారు. రహదారి సౌకర్యం సరిగా లేదనే సాకుతో తమ గ్రామాన్ని పట్టించుకోకపోవడం ఎంతవరకూ సబబు అని ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలంలో తమ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం ఉండదని కానీ ఇప్పుడు కాలిబాటపై ద్విచక్ర వాహనం పై రావచ్చని తెలిపారు. కేవలం వీధిలైట్ల సమస్యే కాకుండా గ్రామంలో తాగునీటి సమస్య కూడా ఉన్నదని గతంలో ఏర్పాటు చేసిన మూడు సోలార్ ట్యాంకుల్లో ప్రస్తుతం ఒకటి మాత్రమే పనిచేస్తుందని మిగిలిన రెండూ మరమ్మత్తులకు గురయ్యాయని ఆ రెండు ట్యాంకులకు సంబంధించిన మోటార్లను మరమ్మత్తులు చేపిస్తానని తీసుకెళ్ళి పంచాయతీ కార్యాలయంలో మూలన పడేసారని, మూడు చేతి పంపుల్లో ఒకటి పాడయ్యిందని ఈ కారణంగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రహదారి పక్కనే ఉన్న గ్రామాలకు మాత్రమే వెళుతూ అటవీప్రాంత గ్రామాల ప్రజలను పట్టించుకోకపోతే ఎలాగంటూ మండిపడుతున్నారు. కాగా మారుమూలన ఉన్న గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కొందరు కార్యదర్శులు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి సంతకం పెట్టి మీటింగ్ ల పేరుతో మండల కేంద్రానికి వచ్చి సొంత పనులు చూసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి చొరవ తీసుకుని కొర్కటపాడు గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసి, పాడైపోయిన చేతి పంపును, మోటార్లను మరమ్మత్తులు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### చీకటి పడుతుందంటే భయమేస్తుంది (రవ్వ మూకయ్య.... గ్రామ పటేల్ )

వీధిలైట్లు వెలగకపోవడం వల్ల చీకటి పడుతుందంటే భయమేస్తోంది. రాత్రివేళ మూత్ర విసర్జనకు బైటికి వెళ్లాలన్న చీకట్లో ఏ పురుగు పుట్రా ఉంటుందోనని భయపడాల్సి వస్తుంది. గ్రామపంచాయతీ కార్యదర్శికి వీధిలైట్లు వేయించమని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. మా గ్రామానికి కార్యదర్శి వచ్చి ఆరు నెలలు కావస్తోంది. ఆదివాసి ప్రజలు అంటే అధికారులకు ఎందుకంత అలుసు? ఏం మేం మనుషులం కాదా?

### నీళ్ల ట్యాంకులు నిరుపయోగంగా ఉన్నాయి - రవ్వ సురేందర్

మా గ్రామంలో మూడు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. అందులో రెండు మరమ్మతులకు గురవడం వల్ల తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. చేతిపంపుల ద్వారా వచ్చే నీళ్ల అయినా వినియోగించుకుందామంటే అందులో కూడా ఒక పంపు పాడైపోయింది. మండల అధికారులు మా గ్రామం పై దృష్టి పెట్టి పంపులను మోటార్లను మరమ్మత్తులు చేయించి తాగునీటికి ఏ ఇబ్బంది లేకుండా చూడాలి.

# ఉపాధి హామీ పథకం పేదలకు ఓ వరం

### ప్రజా పాలన విజయోత్సవాలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-** ఆరుగాలం కష్టించి పంట పండించే రైతులను సంతోషంగా ఉంచటమే ఇందిరమ్మ రాజ్య పాలన అని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం, సోంపల్లి గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.లక్ష్మీపురం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గొంది సాంబిరెడ్డి గృహంలో 80 వేల ఖర్చుతో నూతనంగా నిర్మి స్తున్న గేదెల షెడ్డు కు ఎమ్మెల్యే పాయం శంకు స్థాపన చేశారు.అనంతరం వందరోజుల పనుల ను వందకి వంద రోజులు చేసిన మడకం వీర య్య ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు ఎమ్మెల్యే పాయం తెలిపారు.అదేవిధంగా సోంప ల్లి గ్రామంలో రూ.6 లక్షల 50 వేల రహదారి పను లకు ఎమ్మెల్యే పాయం భూమి పూజ చేశా రు.అలాగే 100 రోజు పనులు చేసిన సోంపల్లి గ్రామానికి చెందిన బొర్రా రాజేష్,నసుకూరి క్రాంతి కుమార్ లను ఎమ్మెల్యే సన్మానించి,సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ బూర్గంపాడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో బూర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్,ఎంపీడీవో జమలారెడ్డి,ఎంపిఓ సునీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం, మోరంపల్లి బంజర గ్రామ మాజీ ఉపసర్పంచ్లు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం బి- బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగ మణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ రామారావు, తాళ్ళూరి చక్రవర్తి, బెల్లంకొండ వాసుదేవరావు,రమేష్ రెడ్డి,ఇంగువ రమేష్, దాసరి సాంబ, చిప్పా రాజు, పంచా యతీరాజ్ డిఇ పి.వెంకటేశ్వర్లు, ఏపీవో విజయలక్ష్మి, ఈసీ వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోరెం సంపత్ కుమార్ పెంచే నాగేంద్రబాబు పొందు చిన్న పుల్లయ్య ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటే కఠిన చర్యలు

### తహశీల్దార్ బి సంధ్యారాణి




**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని తహశీల్దార్ బి సంధ్యారాణి ఆదేశించారు. మంగళవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక ఎంఈఓ ఎం సత్యనారాయణ తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె వంటశాలను సందర్శించి. అక్కడున్న కూరగాయలు ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. అలాగే పాఠశాల ఆవరణలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినిల వద్దకు వెళ్లి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెనూ రికార్డులను, పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఈరోజు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. వంటఖ్యంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా తమకు న్యాయమైన భోజనాన్ని అందిస్తున్నారని తెలుపడం జరిగిందన్నారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించుకుంటే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ధాన్యం గోల్మాల్

మొదటి పేజీ తరువాయి



వివరాల్లోకి వెళితే వేంసూరు మండలంలో దిద్దుపూడి, భీమవరం, కందుకూరు, బరినపాడు గ్రామాలు ఆంధ్ర బోర్డర్ లో ఉండే గ్రామాలు. దుద్దిపూడి గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం లో ఓ రైతు వద్ద నుండి ధాన్యం వ్యాపారి ధాన్యం కొనుగోలు చేసి, అదే ధాన్యాన్ని తిరిగి మళ్లీ ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి అమ్మి తరలించే ప్రయత్నంలో మీడియాకు చిక్కారు. సదరు రైతు ఇంట్లో పరిస్థితులు రీత్యా దిద్దిపూడికి చెందిన ఓ దళారికి 1600 చొప్పున తన మూడు ఎకరాల్లో పండించిన ధాన్యాన్ని అమ్ముకున్నాడు. రైతు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన దళారి... ఆ ధాన్యాన్ని ప్రభుత్వ ఘనీ బ్యాగుల్లో నింపి కాటాలు వేయించి భీమవరం కొనుగోలు కేంద్రం పేరుతో మళ్లీ ప్రభుత్వానికి అమ్మి దిద్దిపూడి నుంచి తరలించే ప్రయత్నం చేశాడు. ఈ తతంగం అంత జరిగింది ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలోని. రైతుల ధాన్యాన్ని వక్రమార్గంలో మళ్లీ ప్రభుత్వానికి అమ్మాలి అని చూసిన దళారికి గని బ్యాగులు ఎక్కడి నుంచి వచ్చాయి...? లారీలను మేనేజ్ చేసి డంపు పాయింటింగ్ ప్రాంతం కాకుండా వేరే ప్రాంతానికి తీసుకువెళ్లి ఈ ధాన్యాన్ని లోడింగ్ చేసే వెసులుబాటు ఎవరు కల్పించారు... అనే విషయాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి. రైతులు ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు రంగంలోకి దిగారు. దళారులు రైతుల ధాన్యాన్ని వక్రమార్గంలో అమ్మకాలు జరుపుతున్న ప్రాంతానికి వెళ్లి ధాన్యం తరలిస్తున్న లారీని నిలిపివేశారు. సంబంధిత ధాన్యం కొనుగోలు అధికారులు ఏపీఎం, సీసీలను ఘటనా స్థలానికి పిలిపించి రైతులకు నష్టం చేకూర్చే విధంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుంటే ఏం చేస్తున్నారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రైతులతో మాట్లాడి, రైతులు తొందరపడి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దంటూ సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర, బోనస్ను రైతులు పొందాలని కోరారు. దళారులకు సహకరిస్తున్న వారిని పెంచేందుకు జిల్లాస్థాయి అధికారి ద్వామ ఏపీడి నూరుద్దీన్ భీమవరం దుద్దుపూడి గ్రామాలలో రైతులు వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ఆరుకాలం కష్టపడి పంట పండించే రైతన్నకు కష్టం ఏ వైపు నుంచి వస్తుందో తెలియని పరిస్థితి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని దళారి రైతు వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని... అదే ప్రభుత్వ కేంద్రానికి అమ్మి రైతుకు రావలసిన మద్దతు ధరను, బోనస్ ను వక్రమార్గంలో పొందటం వెనుక సహకరిస్తున్న అధికారులు ఎవరు అనే ప్రశ్న అందర్నీ తొలసివేస్తుంది. ఇదే విషయమై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఎంక్వయిరీ చేసి దళారులపై దళాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి అంటూ రైతులు కోరుతున్నారు.

## గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** నెల్లిపాక గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సందర్భంగా 6 లక్షల 15 వేల వ్యయంతో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాలెం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పిఆర్డి ఈ, ఎన్ఆర్ఈజీఎస్ ,ఎంపీడీవో, రెవెన్యూ, వెలుగు, ఐసిడిఎస్ ఎసిడిపిఓ, వివిధ శాఖ అధికారులు, ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక కోర్టు ఏరియాలోని సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో సోమవారం ముందస్తుగా సెమీ క్రిస్మస్ మెడికల్ నిర్వహించారు.ప్రతి సంవత్సరం ముందస్తుగా నవంబర్ 25న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు.చర్చి ఆవరణలో క్రిస్మస్ ట్రీ, నక్షత్రాన్ని విద్యుత్ వెలుగులతో అందంగా అలంకరించారు. యేసు జనన వృత్తాంతాన్ని స్తుతిస్తూ క్రైస్తవ గీతాలను ఆలపించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. సి ఎస్ ఐ చైర్మన్ పాస్టర్ రెవరెండ్ జాన్ బాబురావు, వీరామణి అమ్మగారు సండే స్కూల్ సూపర్డెంట్ తమ్మిశెట్టి ప్రభాకర్, , యూత్ చిన్నపిల్లలు కమిటీ మెంబర్స్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ఆదర్శ దేశంగా నిలవడంలో అంబేద్కర్ పాత్ర ప్రశంసనీయం

### ఇన్చార్జిప్రిన్సిపాల్ టి. ప్రభాకర్ రావు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో వజ్రోత్సవ వేడుకలను సోషల్ సైన్సెస్ డిపార్ట్మెంట్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టీ. ప్రభాకర్ రావు హాజరైనారు. తొలుత కళాశాల ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం కళాశాల వర్చువల్ క్లాస్ రూమ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రారంభోపన్యాసం చేస్తూ నేడు ప్రపంచ దేశాల వ్యవస్థలన్నీ కూడా ఏకాభిప్రాయం లేని పాలన కొనసాగుతున్నటు వంటి క్రమంలో నేటికీ భారతదేశం ప్రపంచంలో అఖండ భారతావని గా నిలవడానికి కారణం భారత రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలే కారణమని ఉన్నారు. లేనియెడల ఇప్పటికే భారతదేశం చిన్న చిన్న దేశాలుగా విడిపోయేదని, దేశం చిన్న రాష్ట్రాలుగా విడిపోయేబి అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది కానీ దేశాలుగా విడిపోయేటువంటి అంశాన్ని వ్యతిరేకించిందని ఇది దేశ సమగ్రతకు ఆయువుపట్టు అని నేటి ప్రపంచశాంతికి భారతదేశం ఒక ఆదర్శ దేశంగా నిలువడంలో అంబేద్కర్ పాత్ర ప్రశంసనీయమని రాజ్యాంగ ప్రక్రియలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. సోషల్ సైన్సెస్ ఇంచార్జ్ డాక్టర్ బి నాగేశ్వరావు మాట్లాడుతూ నేటికీ సమాజంలో అనేక వర్గాలుగా విడిపోతున్న వారిని ఏకతాటిపైకి తీసుకురావడంలో రాజ్యాంగంలో పేర్కొన్న మౌలిక అంశాలే ప్రధాన కారణమని భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు నేటికీ గౌరవిస్తున్నాయనే విషయాన్ని మనందరం గమనించాలని, నేటికీ భారతదేశంలో కుల మత ప్రాంత వర్గ లకు అతీతంగా రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నారని దానికి ప్రధాన కారణం అంబేద్కర్ అని, ఈ సందర్భంగా అంబేద్కర్ యొక్క త్యాగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జి శేఖర్ ,డాక్టర్ బి శ్రీదేవి, పి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, టి రాజు ,బి సరిత, పి సురేంద్ర కుమార్, టి శ్రీకాంత్ ,పి లక్ష్మణరావు ,వై సుజాత పాల్గొన్నారు.

# రూ.5 లక్షల సిసి రోడ్డు పనులకు భూమిపూజ

### కొబ్బరికాయ కొట్టిన ఎంఎల్ఎ, రావులపల్లి..



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) :** రూ.5 లక్షల విలువ చేసే సిసి రోడ్డు, సైడ్ డ్రైన్ పనులకు ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు భూమి పూజ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల సిపిఐ ఆఫీస్ రోడ్డు సిసి ర పనులకు గానూ మంగళవారం ఆయన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ తో కలిసి కొబ్బరి కాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజకవర్గాభివృద్ధిలో భాగంగా పట్టణంతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించగా అంగీకరించినట్లు తెలిపారు. ఏజెన్సీ ముఖ ద్వారమైన భద్రాచలం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు చెప్పారు. ఇక్కడ ఏర్పాటు చేసే సిసి రోడ్డు, డ్రైన్ పనులు త్వరితగతిన ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని పంచాయితీ రాజ్ ఇంజనీర్లకు సూచించారు. ఇదే కాకుండా ఇంకా ఇటువైపు మిగిలున్న సుమారు 20 మీటర్లలో కూడా ఈ పనులతో పాటే పూర్తి చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రాబోయో రోజుల్లో భద్రాచలం పట్టణం సుందర పట్టణంగా మారనుందని, ఇప్పటికే మాడ వీధుల నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరయ్యాయని, భూ సేకరణ పూర్తయిన తర్వాత పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ సిసి రోడ్డు అవసరతను ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లంగానే వెంటనే మంజూరు చేశారని, సిపిఐ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. శివారు కాలనీల్లో కూడా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయితీ రాజ్ డిఇ ఇర్ఫాన్, ఏఇ శ్రీరాములు, గ్రామపంచాయితీ ఇఓ శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఎస్ వి ఎస్ నాయుడు, భాస్కర్ రావు, శివాజీ,త్రిమూర్తులు మహేష్, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు , భోగాల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,రమాకాంత్, రాజీవ్, నవాబ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 20,21 వ తేదీలలో ఇల్లందులో జరుగు సీపీఎం పార్టీ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

### సీపీఎం రాష్ట్ర నేత ఏ జే రమేష్




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** డిసెంబర్ 21, 22 తేదీలలో ఇల్లందులో జరుగు సిపిఎం పార్టీ ఎనిమిదో జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర నేత ఏజే రమేష్ కార్యకర్తలకు అభిమానులకు మిత్రులకు ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఏలూరు భవన్లో మంగళవారం సుల్తానా అధ్యక్షతన జరిగిన పార్టీ మండల వర్క్ షాప్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత మూడేళ్లలో పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలను, ఉద్యమాలను సమీక్ష చేసుకొని రాబోయే మూడేళ్లలో పార్టీ తీసుకునే కర్తవ్యాలను రూపకల్పనకు ఇల్లందు వేదిక కానందుని ఆయన అన్నారు.ఇల్లందు పోరాటాలకు పురిటిగడ్డ, నల్లని బంగారాన్ని బొగ్గు గనుల నుండి వెలికి తీసి ఈ దేశానికి వెలుగులనిచ్చిన బొగ్గుట్ట లో జిల్లా పార్టీ మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. సిపిఎం పార్టీ పుట్టిన నాటి నుండి గత మూడేళ్ల వరకు పార్టీ జిల్లా స్థాయి మహాసభలు ఇల్లెందులో జరగలేదని నేటి మహాసభలకు ఇల్లందు వేదిక కానందుని ఆయన అన్నారు. పట్టణ మండల ప్రజలు మేధావులు వ్యాపార వాణిజ్య సంస్థలు డాక్టర్లు లాయర్లు విద్యా సంస్థల అధినేతలు ఉపాధ్యాయ ఉద్యోగ,కార్మికులు హార్దికంగా ఆర్థికంగా సహకరించాలని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ కోరారు. ఈ వర్క్ షాపులో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ పార్టీ మండల కార్యకర్తలు మహాసభలు విజయవంతం కోసం మొక్కవోని దీక్షతో పనిచేయాలని సూచించారు.ఈ వర్క్ షాప్ లో రిపోర్టు ను మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ ప్రవేశ పెట్టారు. ఈ వర్క్ షాప్ లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, మండల కమిటీ సభ్యులు షేక్ ఖాదర్, ఆలేటి సంధ్య, కే మరియా, మాదారపు వెంకటేశ్వర్లు, ఎం డి అబ్బాస్,మొలుగు శ్రీనివాస్, కోడెం బోస్, తాళ్లూరి పద్మ, కడారి వెంకటమ్మ,సత్యనారాయణ కోరి, జీ వెంకన్న, పల్లి సుజాత, బీ సంతోష, కమల,హసీనా, సాధిక్, ఎన్ శ్రీనివాస్,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం బొమ్మనపల్లిలో బేతంపుడి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం ప్రారంభించారు. అంతకు ముందు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఏలూరి కోటేశ్వరరావు, ఇస్లావత్ రెడ్యానాయక్, పోశాలు, ఈది గణేష్, బుర్ర ధర్మయ్య గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిణిని సన్మానించిన రైతు క్లబ్ ఛైర్మన్



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల మండలానికి వ్యవసాయ అధికారిగా విధులు చేపట్టిన ఎస్ లావణ్యను మంగళవారం రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయు లు మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో కొత్త మెలకువలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారు అభివృద్ధి చెందేందుకు తోడ్పడాలని కోరారు. గత మూడు సంవత్సరాలుగా మిర్చి రైతులు తెగుళ్ళ, తామర పురుగు వల్ల తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రసాయన మందుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సుధాకర్, ఎఈఓ లు కీర్తి, అఫ్రిది, మండలంలోని ఎరువుల దుకాణాల యజమానులు ఎడారి గణపతి, చీమకుర్తి భద్రం, ఆకుల ప్రసాద్, బోరా అప్పారావు, శ్రీను, సంతోష్, జల్లారపు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవ వేడుకలు

### మండల వ్యాప్తంగా ప్రత్యేక పెసా గ్రామసభలు

### రాజ్యాంగంలోని అన్ని అంశాలు పాటిస్తామంటూ ప్రమాణం





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** భారత రాజ్యాంగం అవతరించి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రుగొండ మండల వ్యాప్తంగా మంగళవారం భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో ఉన్న 14 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక పెసా గ్రామసభలు నిర్వహించి. గ్రామసభల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలతో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటిస్తామని అందరితో కలిసి ప్రమాణం చేయించారు. అనంతరం గ్రామపంచాయతీ నూతన ఓటర్ లిస్ట్ ను ఈత పార్టీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ద్వారా ఆమోదించబడింది. అలాగే భారత రిపబ్లిక్ ఆవిర్భావానికి గుర్తుగా జనవరి 26, 1950న అమలులోకి వచ్చిందని. భారత రాజ్యాంగం యొక్క పొడవు దాని కంటెంట్ యొక్క సమగ్ర మరియు వివరణాత్మక స్వభావానికి నిదర్శనం అన్నారు.మన రాజ్యాంగం ఉపోద్ఘాతం మరియు 470 ఆర్టికల్‌లను 25 భాగాలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, పార్టీల నాయకులు, కొనకండ్ల వెంకట రెడ్డి, దారా వెంకటేశ్వరరావు,దారం గోవిందరెడ్డి,వారాధి సత్యనారాయణ, నల్లమోతు వెంకటనారాయణ,మేడా మోహన్ రావు,మరకాల రవీందర్ రెడ్డి, రాంపండు, పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయములో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

### పాల్గొన్న స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ విద్యార్థులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్ )-** పాల్వంచ శాఖా గ్రంథాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లైబ్రేరియన్ కే. వ ం ద, ం బ బ ం మాట్లాడుతూ భారత సామాజిక, ఆర్థిక పరిస్థితులు , అనేక ఇతర అంశములను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని, అట్టి భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకొనుట ప్రతి భారత పౌరునికి గర్వకారణం అని పేర్కొన్నారు. అనంతరం స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని విశేషములను ప్రతి భారత పౌరుడు తెలుసుకొని పాటించాలని సూచించినారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగార్దులు,పాఠకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంప్ కార్యాలయంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు




చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వేడుకలు కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవిప్రసన్న కేక్ కట్ చేసి ప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలో కాంగ్రెస్ గెలుపు కోసం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడిగా ప్రసాద్ రెడ్డి చేసిన కృషి అందరికి తెలిసిందేనని, అన్న రాముడి కోసం లక్ష్మణుడు ఎన్ని పనులు చేసాడో తెలియదు కానీ ప్రస్తుతం అన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట కోసం ప్రసాద్ రెడ్డి చేసిన, నిర్వహిస్తున్న గురుతర భాధ్యతలు జిల్లా వాసులకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కౌన్సిలర్ లు తలుగు అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, మాజీ ఎంపీటీసీ పూనెం శ్రీను, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల ప్రసాద్, సుందర్ రావు, క్లాసిక్ రమణ, రాము, హైమావతి, శాంతి, మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ గౌస్, జానీభాయ్, రామకృష్ణ, జోషి, రియాజ్, వెంకటేష్, అక్బర్, సత్యరాజ్, సత్యనారాయణ రెడ్డి, మతిన్, పవన్, రామ్మూర్తి, శ్రీను, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో భగవద్గీత కంఠస్థ పోటీలు





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- విశ్వహిందూ పరిషత్ భజరంగ్దళ్ వారు స్థానిక హరిహర క్షేత్రంలో మంగళవారం నాడు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాంటే సోరి హై స్కూల్,గవర్నమెంట్ మెయిన్ రోడ్డు హైస్కూల్, శ్రీ సరస్వతి విద్యాలయం, మాస్టర్ మైండ్ స్కూల్, భరత్ పబ్లిక్ స్కూల్, మార్గదర్శిని తెలుగు మీడియం,కాకతీయ హై స్కూల్, సుభాష్ నగర్ జి హెచ్ ఎస్ హై స్కూల్, మార్గదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్, సింగరేణి హై స్కూల్ ,మాస్టర్ మైండ్ స్కూల్,ప్రియదర్శిని స్కూల్.స్వాతి యుపిఎస్ స్కూల్, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఖమ్మం విభాగ్ మాతృశక్తి విజయలక్ష్మి, మరియు ఖమ్మం విభగ్ దుర్గ వాహిని సంయోజిక స్వర్ణశ్రీ పాల్గొన్నారు . ఈ కార్యక్రమములో విశ్వహిందూ పరిషత్ ఇల్లందు ప్రఖండ అధ్యక్షులు వేముల రాజేశ్వర్ రావు , విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి కీర్తి ప్రసాద్, ఖమ్మం విభాగ్ సంయోజక్ రాము లోనియా, ఇల్లందు ప్రఖండ్ల ఉపాధ్యక్షులు డీకే. శ్రీనివాస్, ప్రఖండ కార్యదర్శి జానకి రామ్, ఇల్లందు ప్రఖండ భజరంగ్దళ్ సంయోజక్ అజయ్ ప్రసాద్ పాసి, ఇల్లందు నగర భజరంగ్దళ్ సంయోజక్ శివమ్ రాజ్ పుత్, మరియు విశ్వహిందూ పరిషత్ ఉపేంద్ర నాథ్ గుప్త, భజరంగ్ దళ్ కార్యకర్తలు సంతోష్,ప్రేమ్ సాయి,శశాంక్,మైత్రేష్,పాల్గొన్నారు మరియు విశిష్ట అతిథులుగా హరి హర క్షేత్రం ఆలయ చైర్మన్ గండే సదానందం, ఆలయ కమిటీ, టేకులపల్లి గ్రావిటీ ప్రైమరీ స్కూల్ అధినేత పుణ్య నాయక్ , గ్రావిటీ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, గాయత్రి పరివార్ సతీష్ ఖండెల్ వాల్ ,దోమల మహేశ్వర్,జగదాంబసెంటర్ రామాలయం అర్చకులు సంతోష్ అయ్యగారు,స్టేషన్ బస్తీ లక్ష్మి గణపతి ఆలయ అర్చకులు హరిగోపాల్ శర్మ , సంతోష్ తివారీ, కే.బాచి రాజం, వంశీ పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమము లో గెలుపొందిన విద్యార్థులు శిశు నుండి 3వ తరగతి వారు బి. కార్తికేయ మన్విత కే.పల్లవి 4,5,వ తరగతి వారు బి.వన్షిక బి.గౌతమి టీ. జై నందన్ 6,7,వ తరగతి వారు ఏ భారత్, సిహెచ్. జశ్విత, పి. చందన 8,9,10వ తరగతి వారు తేజస్విని,శృతిక,లేహా మొదటి రెండవ. మూడవ. స్థానాలలో గెలుపొందారు. డిసెంబర్ 1వ తేదీన జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాల్గొనటం జరుగుతుందిఇట్టి కార్యక్రమము లో 200 మంది విద్యార్థులు పాలొనగా కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి వివిధ విద్య సంస్థలకు, ఉపాధ్యాయులకు. విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ భజరంగ్దల్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ 19 వ త్రైవార్షిక మహాసభలను జయప్రదం చేయాలి




కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్-ఏ బి కె ఎం ఎస్ కొత్తగూడెం రీజియన్ ముఖ్య కార్యకర్తల సమావేశము బిఎంఎస్ భవన్ కొత్తగూడెంలో బి.రాంసింగ్, కేంద్ర ఉపాధ్యక్షులు, అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పి మాధవ నాయక్, ఏ బి కె ఎం ఎస్ కార్యదర్శి, మెంబర్ జె బి సి సి ఐ , సి పి ఆర్ ఎం ఎస్ -ఎన్ ఏ పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 22 , 23 వ తేదీల్లో అఖిల్ భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ మహాసభలు రామగుండంలో నిర్వహించనున్నారు. ఈ మహాసభల సమావేశానికి దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లోని ముఖ్య బాధ్యతల్లో ఉన్న సుమారు 1000 మంది బిఎంఎస్ యూనియన్ కార్యకర్తలు, ప్రతినిధులు, బిఎంఎస్ జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. కావున మన యూనియన్ కార్యకర్తలు అందరూ మన ఇంట్లో శుభకార్యంగా భావించి, తమ శక్తి కొద్ది మన కర్తవ్యంగా పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కు 32 సంవత్సరాల తరువాత ఈ గొప్ప అవకాశం కలిగిందని తెలిపారు. 1992 లో సింగరేణి యందు రామగుండంలో నిర్వహించారు. కావున బిఎంఎస్ యూనియన్ కార్యకర్తలు ఈ గొప్ప అవకాశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ.ఎస్ పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, వినయ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, యం శ్రీనివాస్ కార్యాలయ కార్యదర్శి మరియు ఏరియా ఉపాధ్యక్షులు జివి కృష్ణారెడ్డి, నాయిని సైదులు, ఏరియా కార్యదర్శులు ఉట్ల గణేశ్, నాగ ప్రసాద్, లీల కృష్ణ, పిట్ సెక్రెటరీలు మల్లా రెడ్డి, నాగేశ్వర్ రావు, అయిత రవి, వీరకుమార్, ఠాకూర్, కె .రాజేశ్, ఇసాక్, శ్రవణ్ కుమార్, ఏ .వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వర రావు, చారి, అజయ్ కుమార్, సుందర్ రావు, కాంట్రాక్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ . నాగేశ్వర రావు, సాయి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రాజ్యాంగం చదవాలి

### బీఎస్పీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )- ప్రతీ ఒక్కరు రాజ్యాంగాన్ని చదవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.స్థానిక కొత్తగూడెం క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున్ రావు అధ్యక్షతన జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ ఈ దేశ మూల వాసులైన బహుజనులకు మానవ హక్కులు నిరాకరించబడి జంతువుల కంటే హీనంగా చూడబడుతూ అంటరానితనం అసమానత వేళ్ళూని ఉన్న సమయంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మార్పును కోరుతూ ఎన్నో హక్కులను సాధించడం వల్లనే ఈనాడు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ లైన బహుజనులకు మాత్రమే కాకుండా అగ్ర కులాలలోని పేదలకు,మహిళలకు కూడా హక్కులు కల్పించబడ్డాయని, ఉదాహరణకు విద్యా హక్కు,స్వేచ్ఛగా మాట్లాడే హక్కు,ఆస్తి హక్కు, ఓటు హక్కు,మతస్వేచ్ఛ వంటి ఎన్నో హక్కులు పొందుతున్నామని, 26 నవంబర్1949 భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఘనమైన రోజు అని ప్రతీ భారతీయ పౌరుడు గర్వంగా నేటి రోజును భారత రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించు కోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాజ్యాంగేతర శక్తులు రాజ్యాంగం మీద విమర్శలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని వారిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ వ్యక్తిపై ఉందని రాజ్యాంగాన్ని మన ప్రాణం కన్నా మిన్నగా కాపాడుకోవాలని,అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగాలని,రాజ్యాంగం తోనే సామాజిక సాధికారత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,జిల్లా కోశాధికారి పీక మల్లికార్జునరావు, కొత్తగూడెం, పినపాక అసెంబ్లీల అధ్యక్షులు నాగుల రవికుమార్,పినపాక అసెంబ్లీ అధ్యక్షుడు పడమటి సత్య వరప్రసాద్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవిద్దాం దాని ఫలాలను ఆస్వాదిద్దాం - బండారి




కొత్తగూడెం అర్బన్ , సూర్య (మేజర్ న్యూస్ ) -స్థానిక ప్రభుత్వ కూలి లైన్ హైస్కూల్లో భారత రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం బండారి మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పించి రాజ్యాంగ ఆమోదం పొందిన సుదినం నేడు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.దేశంలోని పౌరులందరికీ కుల, మత, ప్రాంత, పేద ,ధనిక ,భేదాలు లేకుండా సమాన న్యాయం కల్పించే హక్కును ప్రసాదించిన రాజ్యాంగం ఆమోదించిన రోజు నవంబర్ 26 తేదీ అని తెలిపారు.ప్రతి పౌరుడు కుల మతప్రాంత భేదాలు లేకుండా స్వేచ్ఛగా తన భావాలను అభిప్రాయాలను వివరించగలు గుతున్నారు అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమేనని బండారి తెలిపారు. ఉపాధ్యాయుల , విద్యార్థులు తో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ప్రధానోపాధ్యాయులు రవీందర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునిగ సుజాత మరియు ఉపాధ్యాయులు దేవిలాల్, హరిలాల్, ఊహ , ఆర్.పి వరాల రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ): భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చర్ల రోడ్ లోని క్రాంతి విద్యాలయం వద్ద ఓ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన సందర్భంగా అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావుకు క్రాంతి విద్యాలయం విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం వెనకడుగు వేసేది లేదన్నారు. భద్రాచల పట్టణంలోని ప్రతి సందు సీసీ రోడ్ల నిర్మాణానికి నిర్మాణంతో పాటు భద్రాచలం అభివృద్ధి లక్ష్యముగా నా వంతు పని చేస్తానని అన్నారు.. క్రాంతి విద్యాలయం చైర్మన్ పానుగంటి సమత మాట్లాడుతూ, రోడ్డుకు శంకుస్థాపన చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రాంతి విద్యాలయం యాజమాన్యం శాలువాతో ఎమ్మెల్యేకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ ఈవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డి ఇ, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రమాకాంత్ , భీమవరపు వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మమతలో అరుదైన శస్త్ర చికిత్స

**-తక్కువ ఖర్చుతో ఆధునీక వైద్యం**
**-మనత వైద్య సంస్థల సెక్రటరీ జయశ్రీ, న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్**



**ఖమ్మం సూర్య అర్బన్ న్యూస్:**
మమత ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్సలతో పాటు, తక్కువ ఖర్చుతో అధునీక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నట్లు మమత వైద్య విద్యా సంస్థల సెక్రటరీ పువ్వాడ జయశ్రీ తెలిపారు. మంగళవారం మమక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మనుత ఆసుపత్రిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి కూడా ఎంతో మంది రోగులు వైద్యం కోసం మనత ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నో క్లిష్టతరమైన రోగాలకు కూడా మమత ఆసుపత్రిలో చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఇతర ప్రాంతాలలో వైద్య సేవలు పొంది చివరి దశలో మనక ఆసుపత్రిలో చేరిన వారికి కూడా వైద్య సేవలను అందించి వారి జబ్బును నయం చేసి క్షేమంగా ఇంటికి పంపించిన ఘనత మమత ఆసుపత్రిది అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునీక సౌకర్యాలతో అన్ని విభాగాలలో వైద్య సేవలు, శస్త్ర చికిత్సలను తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు తెలిపాడు. ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలను పేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మమత ఫౌండర్ చైర్మన్ పువ్వాడ నాగేశ్వరరావు, చైర్మన్ పువ్వాడ అజయ్కుమార్ సారధ్యంలో మనుత ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మనుతలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు..

**న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్స: డాక్టర్ జగదీష్**

న్యూరో విభాగంలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు లక్షలకు పైబడి ఖర్చయ్యే శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీలో విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చింతకాని మందు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన 80 సంవత్సరాల జి, వెంకయ్య అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా తలనొప్పి, కళ్లు తిరగడు, నడుస్తూ తుళ్లిపడటం, ఏ పని చేయకపోవడు, అప్పుడప్పుడు వాంతులు అవ్వడు, కందూల బలహీనత, కంటి చూపు తగ్గడు వంటి సమస్యలతో బాధపడుతూ నవంబర్ ఒకటిన మమత ఆసుపత్రికి వచ్చాడని ఆయన తెలిపారు. వెంకయ్యకు ఎంఆర, సిటీ స్కాన్





ఇతర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అతని బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ ట్యూమర్ కూడా మెదడు నుంచి వెన్నుపూసకు వచ్చే భాగంలో చిన్న మెదడు మేధోకాలదు మధ్యలో ఆ ట్యూమర్ ఏర్పడిందని డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ నెల 15న అతనికి శస్త్ర చికిత్స నిర్వహించామని ఈ శస్త్రచికిత్స కూడా ఎంతో భష్టతరమైందని తెలిపారు. తల వెనక బాగం కండరాల మధ్య నుంచి ఈ శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు.

అటువంటి శస్త్ర చికిత్సను మమతలో విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం రోగి వెంకయ్య పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని. డిశ్చార్జి చేయనున్నట్లు ఆయన తెలిపారు. న్యూరో విభాగంలో అన్ని రకాల వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు మమత ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మమత ఆసుపత్రి యజమాన్యం సహకారంతో అత్యాధునిక వైద్య సేవలు మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అసుపత్రి సూపరింటెండెంట్నస్వామి మాట్లాడుతూ మమత ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మారుతున్న అనుగుణంగా అధునీక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సాధారణ శస్త్ర చికిత్సలతో పాటు ల్యాప్రోస్కోపిక్, లేజర్ శస్త్ర చికిత్సలు కూడా మమతలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు





**పెనుబల్లి -సూర్య మేజర్ న్యూస్:**
టేకులపల్లి మోడల్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం టేకుల పల్లి గ్రామంలోని మోడల్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ కోణంలో రాజ్యాంగ సమానత్వం అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. భారత రాజ్యాంగ ప్రత్యేకతలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు, ఆసక్తికర ప్రశ్నలతో క్విజ్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతాప కనబరిచిన విద్యార్థులను అభినందించారు. రాజ్యాంగ విలువలు, ప్రాధాన్యత, ప్రాముఖ్యత రాజ్యాంగ విశ్లేషణ పట్ల ప్రిన్సిపల్, అధ్యాపకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, జె రూపస్, వైస్ ప్రిన్సిపల్ ఎం రాంప్రసాద్, అధ్యాపకులు రాంబాబు, నాగమణి, నాగలక్ష్మి, స్కూల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఉపాధి జాతర

**-అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**
రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలను అన్ని గ్రామపంచాయతీలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా మండలంలో ఉపాధి హామీ పనుల జాతర మొదలైంది. మండలంలో ఒక కోటి 50 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మంగళవారం భూమి పూజ చేశారు.

ముందుగా మండల పరిధిలోని నారయ్య బంజర గ్రామంలో 3.50 లక్షల నిధులతో క్యాటిల్ షెడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో కోటి యాభై లక్షల రూపాయలతో 9 క్యాటిల్ షెడ్లు,27 నర్సరీ లు,1 నాడేపు కంపోస్ట్ లు,గల్లి కంట్రోల్ వర్క్ లు 2,డ్రిప్ హార్టికల్చర్ 3 ఎకరాలకు,చెక్ డ్యామ్ 1,ఫార్మ్ పాండ్స్ 5,రూఫ్ టాప్స్ 5,ఎం. స పిట్స్10, గ్రామపంచాయతీ బిల్డింగ్ 1,స్కూల్ టాయిలెట్స్ 1,సీసీ రోడ్స్ 1కి.మీ,ఆజోలా కన్స్ట్రక్షన్స్ 20,పౌల్ట్రీ షెడ్ 1,మొత్తం 76 వర్క్ లకు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపట్టటం జరుగుతుంది అని ఆమె తెలియజేశారు. అనంతరం పినపాక గ్రామంలో మూడు లక్షల ఈజీఎస్ నిధులతో పౌల్ట్రీ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడ నుంచిమల్లూర్ తండా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో జరుగుతున్న అయ్యప్పల ఇరుముడి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆమె వెంట ఆర్డీవో ఎల్.రాజేంద్ర గౌడ్,తహసిల్దార్ వనజ,ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీఓ శ్రీదేవి,ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు,వెటర్నరీ డాక్టర్ అసన్,సిసిలు సుందర్ రావు, నరసింహారావు, పంచాయతీ సెక్రెటరీ రమా,గ్రామ దీపిక లలిత, మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**-120 మంది పారిశుధ్య కార్మికులకు మంకీ క్యాప్ లు పంపిణీ.**
**-మున్సిపల్ కమిషనర్ మంద రవిబాబు.**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక ము న్సిపాలిటీలో మంగళ వారం రాజ్యాంగ దినో త్సవ వేడు కలు నిర్వహించారు .ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న 120 మంది పారిశుధ్య కార్మికులు తాగునీటి సరఫరా విభాగం సిబ్బందికి చలికాలం దృష్ట్యా మున్సిపల్ కమిషనర్ మంద రవిబాబు మంకీ క్యాప్ లు పంపిణీ చేశారు. శీతాకాలం దృష్ట్యా జాగ్రత్తలు పాటిస్తూ పారిసిజ మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పైన చెప్పిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవిబాబు మేనేజర్ శ్రీనివాసరావు సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణం పోయిందనుకున్నారు.. కానీ క్షేమంగా ఇంటికి పంపించారు..



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ప్రాణం పోయిందనుకున్నారు.. కానీ క్షేమంగా ఇంటికి పంపించారు.. ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందం.. వారు తెలిపిన వివరాలు ప్రకారం... ఈ నెల 11వ తేదీన ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్ పురం మండలం రేకపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మామిడి రాజు కారులో ప్రయాణిస్తున్న సమయంలో తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి చేరుకోగానే స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలో వెళ్లాడు. కొత్తగూడెం హాస్పటల్లో చూపించి పరిస్థితి విషమించడంతో ఖమ్మంలో హాస్పిటల్ కు తీసుకొచ్చారు. మరణించారంటూ ధృవీకరించడంతో గవర్నమెంట్ హాస్పిటల్లో డెత్ సర్టిఫికెట్ కోసం వెళ్లారు. అక్కడ ప్రభుత్వ డాక్టర్ ప్రాణం ఉన్నట్టు నిర్ధారించారు. ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ స్తంభాద్రి హాస్పిటల్ కి తీసుకురాగా కార్డియాలజిస్ట్ డాక్టర్ పేర్ల హర్ష తేజ, క్రిటికల్ కేర్ డాక్టర్ నవ్య శ్రీ, లలిత కష్టపడి వైద్యం చేసి పేషంటును మామూలు స్థితికి తీసుకొచ్చారు . వారి వైద్య సేవలతో మామిడి రాజు కోలుకోవడం తో ఆయనతోపాటు కుటుంబ సభ్యులు డాక్టర్ హర్ష తేజ, వారి సతీమణి నవ్య శ్రీ లలిత కు పూలమాలలు శాలువతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. పునర్జన్మ ప్రసాదించారని పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**-పల్లె దవాఖాన భవనం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే మలోతు. రాందాస్ నాయక్ అన్నారు.మండలంలోని తనికెళ్ళ గ్రామంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం తహసీల్దార్ తఫజల్ హుస్సేన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మలోత్.రాందాస్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రభు త్వం మంజూరు చేసిన 40మందికి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ 5గురుకి సి ఎం ఆర్ ఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందిం చారు.ముందుగా తనికెళ్ళ గ్రామంలో నిర్మించిన పల్లెదవాఖాన భవనాన్ని డి ఏం హెచ్ ఓ కళావతి బాయి తో కలిసి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు.కొణిజర్ల గ్రామంలో సి సి రోడ్ శంఖుస్థాపన చేశారు.అనంతరం రైతు వేదిక భవనంలో ఆయన మాట్లాడుతూ... మిగులు బడ్జెట్ వున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు ప్రజా ఆమోదం లేకుండా వారి ఇష్టానుసారం వ్యవహరించి ఖర్చు చేయటం వల్ల మిగిలున్న బడ్జెట్ కాస్త 7లక్షల కోట్లు అప్పు చూపించారని దానిని దీటుగా ఎదుర్కుంటూ ఒక వైపు దానికి వడ్డీ చెల్లిస్తూ ఎన్నికల ముందు ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చిందో మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా పథకాలు అమలు చేస్తున్నారని,పంట రుణం ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందనీ రుణమాఫీ ఐన 18వేల కోట్ల రూపాయల నగదు నేరుగా రైతుల ఖాతాలో జామచేయటం జరిగిందన్నారు.రెండు లక్షల పై బడి ఉన్న, ఆధార్,బ్యాంక్ ఖాతాలో పేర్లు తప్పులున్న రైతులకు డిసెంబర్ 9 సోనియమ్మ పుట్టిన రోజున రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలను,రైతులకు గత ప్రభుత్వం మోసం చేసిందని ఒకే సారి లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ లక్ష రుణమాఫీ నీ నాలుగు దఫాలుగా చేయడం వల్ల రుణమాఫీ నగదు వడ్డీలకు సరిపోలేదని ఐన అందరికి లబ్ది చేరలేదనివిద్దేవా చేశారు.ప్రతి పక్షం వారు అసత్యాప్రచారం చేస్తున్నారని ఎవరు ఏమనుకున్నా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్స్ లోపు వారికి ఉచితవిద్యుత్, సబ్సిడీపై 500కె గ్యాసు అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి క్వింటాకు 10 నుండి 15 కేజీలు తరుగులు తీసి రైతులను ఇబ్బందులు పెట్టారని గుర్తు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తున్న సన్న ధాన్యానికి వెంటనే చెల్లిపులు జరుగుతును న్నాయని దానితో పాటు 500రూ బోనస్ కూడా అందిస్తుందని తెలిపారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కొంత మంది మహిళలు లక్ష నగదు తో పాటు తులం బంగారం ఇవ్వాలని ఏం ఎల్ ఏ ను కోరారు.మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రం లో ప్రతిపక్షాల మాటకు తావులేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా పథకాలు అందిస్తుదని ఇందిరమ్మ రాజ్యంలో సోనియమ్మ అశిస్సులతో వచ్చిన తెలంగాణ లో ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షలు అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో డీ ఈ వెంకటేశ్వరావు,ఎంపీడీఓ రోజా రాణి,ఆర్ ఐ లు తిపర్తి.అశోక్ కుమార్,రమేష్,డాక్టర్ రాధాకృష్ణ న,ఎంపీఓ దుంగ్రోత్.రాజేశ్వరి, ఏఐ బాలాజీ,సొసైటీ చైర్మన్ చెరుకు మల్లి.రవి,ఏఈఓ శ్రీనివాసరావు, సరిత,పి ఆర్ ఎఈ కిషోర్ కుమార్,ఆర్ డబ్ల్యు ఏఈ శిరీష రెవిన్యూ సిబ్బంది మధార్,కాశిబోయిన,అంగన్వాడీ సిబ్బంది,ఇందిర క్రాంతి సిబ్బంది,ఉపాధి హామీ పథకం సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ పువాళ్ళ.దుర్గ ప్రసాద్, పుచ్చకాయల.వీరభద్ర0, వడ్డే.నారాయణరావు, సూరంపల్లి. రామారావు ,శ్రీనివాసరావు, చింతనిప్పు. నరసింహారావు, గుండ్ల. కోటేశ్వరరావు,చెన్నయ్య,సవల్ల.ముత్తయ్య,బిసి సెల్ మండలాధ్యక్షులు ఆవుల.రామకృష్ణ,జిల్లా.మహేష్,వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.,

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు....

**-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
**-తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు**
**-జిల్లాలో పలు జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజే యకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్. ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామం లోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసు కొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనే యులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టీన్ కుల సంఘం నూతన కార్యనిర్వాహక వర్గం ఏర్పాటు



వైరా టౌన్(సూర్యన్యూస్):- మండల పరిధిలోని తాటి పూడి గ్రామంలో మంగళ వారం మాస్టీ న్ కుల స్తుల సమావే శం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కార్యనిర్వాహకవర్గం ఏర్పాటు చేసుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా నాగిళ్ల ప్రసాద్(ఖమ్మం) కార్యదర్శిగా మన్నెం సత్యానందం(వైరా) ఉపాధ్యక్షులు దర్శనం సతీష్( సత్తుపల్లి) సహాయ కార్యదర్శి మన్నెం శ్రీను(మధిర) కోశాధికారి దర్శనం నాగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుద్ద చిన్న అచ్చయ్య లను ఏకీభవంగా ఎన్నుకున్నారు.బుద్దుల అర్జున్ రావు, మన్నెం శేఖర్, ప్రభాకర్ రమేష్ కిషోర్ లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జాతీయ మాస్టీన్ కుల సంఘం అధ్యక్షుడు నాగిళ్ళ బాబురావు తో పాటు పలువురు కుల పెద్దలు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ మాస్టీన్ కుల సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,గొప్పగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దర్శనం రాములు,నాగిళ్ల రాజు,ఉపాధ్యక్షులు నాగేళ్ల ప్రసాద్,అన్ని మండలాల కుల సంఘం ప్రజలు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీలో తప్పులు జరగకుండా చూడాలి



వైరాటౌన్(సూర్య న్యూస్):- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు లేకుండా చూడాలని స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ఆదేశించారు.మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని చైర్మన్ పరిశీలించారు.డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని సూచిం చారు.సర్వే వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఆయన వెంట మున్సిపాలిటీ కమిషనర్ వేణు,అధికారులు, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మధిర టీవీయం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. ప్రభాకర్**




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర మెయిన్ రోడ్ లోని టీ.వీ.ఎం. పాఠశాలలో మంగళవా రం జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను నిర్వహి ంచారు. పాఠశాల ప్రార్ధన సమయం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై. ప్రభాకర్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో కలిసి రాజ్యాంగము విశిష్టతను, రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి వివరి ంచారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు వై. ప్రభాకర్ రాజ్యాంగ పీఠిక విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు .విద్యార్థులకు రాజ్యాంగ పీఠిక పై వ్యాసరచన వక్తృత పోటీలు నిర్వహి ంచి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి మాధవరపు నాగేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 27 నవంబర్ 2024

## 28న జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఈ నెల 28న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని నయాబజార్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రావురావు సోవువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో విజేతైలెన వారు జిల్లా స్థాయి టాలెంట్ టెస్టుకు నిర్ణీత సవుయంలోపు చేరుకోవాలని కోరారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామ శివారు లో సోమవారం రాత్రి రోడ్ ప్రమాదం జరిగింది .బైక్ ను టిప్పర్ ఢీ కొట్టడంతో బైకిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు.సత్తుపల్లి వైపు వెళ్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న బైక్ ను అతివేగంగా ఢీ కొట్టడంతో బైక్ పై గల వ్యక్తి తల భాగంలో తీవ్ర గాయాలై బైకిస్టు అక్కడికక్కడే మృతి చెందాడు.సీతారామ ప్రాజెక్ట్ కు రాళ్ళ లోడ్ తో టిప్పర్ అతివేగంగా వస్తుండటం తో ఈ ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలుపుతు న్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు మృతుల వివరాలు తెలియాల్సి ఉంది .ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ను పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు.

## 15వ బెటాలియన్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మంగళవారం నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము మండల పరిధిలోని బి.గంగారం నందు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెటాలియన్ కమాండెంట్ పి.జె. పి.సి చటర్జీ పాల్గొని సిబ్బంది మరియు అదికారుల చేత ప్రతిజ్ఞ చేయించటం జరిగినది. అనంతరం ముఖ్య అతిధి అయిన కమాండెంట్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క అవశ్యకృతను రాజ్యాంగ ప్రక్రియను వివరించటం జరిగినది. భారత ముసాయిధ కమిటీ సబ్యులైన ఎన్.మాధవరావు, గోపాలస్వామి అయ్యంగార్, కృష్ణమాచారి, మహమ్మద్ సాదుల్లా, మున్షి, అంబేత్కర్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ వంటి మేధావులు రచించిన రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ సభ ఆమోదించిన రోజు కావున భారత ప్రబుత్వం అక్టోబర్-26 నాడు రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినదని వివరించారు.ఈ కార్యక్రమానికి అధికారులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## సింగరేణిలో విద్యార్థుల ర్యాలీ ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్26) భారత రాజ్యాంగంను అమోదించి 75 ఏండ్లు అయిన సందర్బంగా కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎస్ విజయకుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈసందర్బంగా భారత రాజ్యాంగ ఔనత్యాన్ని ప్రిన్సిపాల్ విజయకుమారి వివరించారు. మఈకార్యక్రమంలో అధికారులు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా యస్.బి.ఐ.టి. "ఎంబార్క్" ఫ్రెషర్స్ డే

### -మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనది గుండాల కృష్ణ










**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పాటలు, నృత్యాలు. సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యస్.బి.ఐ.టి. నూతన విద్యార్థులను ఆహ్వానించింది. మంగళవారం కళాశాల ప్రాంగణంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సి.యస్.ఈ. సీనియర్ విద్యార్థులు "ఎంబార్క్" పేరుతో నిర్వహించిన వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, ఎదుగుదలను మరియు పతనాన్ని విద్యార్థి జీవితం నిర్ణయిస్తుందని వారు తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక కలిగి ఉండాలని సూచించారు.అటానమస్ హెూదాతో తొలి సారిగా కళాశాలకు విచ్చేసిన విద్యార్థులకు తమ కళాశాల అన్ని విధాలా తోడుగా ఉంటుందని, ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ మరియు అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు చేసామని, మొదటి సంవత్సరం నుండే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వారు తెలిపారు.ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐ.సి.టి. అకాడమీ, హానివెల్, మాంగోడీబీ మరియు ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో అవగాహనా ఒప్పందాలతో విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్ లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేస్మెంట్లో సైతం హైదరాబాద్కు దీటుగా నిలిచామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, విభాగ అధిపతి డా. కె. స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

## "కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి"






**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం తెలిపింది. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది . అందులో భాగంగా మంగళవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ జిల్లా బృందం ఖమ్మంలోని పలు ప్రైవేట్ హాస్పటల్లో సర్వే చేసి రోగులతో మాట్లాడారు . ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ , పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత, ఆవుల మంగతాయి , జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ నాయకులు గొడ్డేటి అశోక్ , రమేష్ పాల్గొన్నారు.

## ప్రవేట్ ఆసుపత్రిలపై మున్సిపల్ కార్పొరేషన్ కొరడా






**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
ఖమ్మం నగరంలో ని పలు ప్రైవేట్ ఆస్పత్రులపై మంగళ వారం మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఖమ్మం నగరం లోని 43వ డివిజన్ ఎస్ వి హాస్పిటల్ వాళ్ళు మెడికల్ వేస్ట్ ని రోడ్డు మీద పడవేశారు. కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య అక్కడికి వెళ్లి మెడికల్ వ్యర్థాలను పరిశీలించారు. వారికి రూ.3000 జరిమానా విధించారు. మళ్ళీ రోడ్డు మీద చెత్త వేస్తే హాస్పిటల్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని మరో ప్రాంతంలో నిబంధనలు విరుద్ధంగా నవీన హాస్పిటల్ వారు రోడ్డుపైన ఆసుపత్రి ప్రచార బోర్డు ఏర్పాటు చేశారు. వారికి నగరపాలక సంస్థ అధికారులు మూడు వేల రూపాయల జరిమానా విధించారు.

# గిరి పుత్రులకు ఆయనే అండ దండ





మొదటి పేజీ తరువాయి

బంజారుల భవితవ్యంకోసం... అలుపెరగని బాటసారి అతి సామాన్యమైన రైతు కుటుంబంలో పుట్టి పై చదువులు యువకుడు విద్యావంతుడు వారిలో ఒకటైన బంజారుడు చదువుకొని తాను చదువుకున్న చదువుకు సార్థకం చేసుకున్నాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్ద తండాలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే సంకల్పం కలిగిన గుగులోతు రూప్లా నాయక్ అనునిత్యం ఆ ఊరి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలను తన ఆలోచనతో వాటి రూపు రేఖలను మార్చిన రూప్లా నాయక్ పై “సూర్య న్యూస్ “ అందిస్తున్న ప్రత్యేక కథనం...



తానుండే సమాజం కోసం ఏదో ఒకటి చేయాలని ఏదో ఒకటి చేయాలని దృఢ సంకల్పంతో అనాగరికతను అలవర్చుకుని బతుకుతున్న ఎందరో పేద గిరిజన జీవితాలలో వెలుగు నింపాలనే పరితపించే మనుషుల్లో ఇతను ఒకడు. సొంత లాభం కొంత మానుకొని అడవి బాట పట్టి బంజారాలకు వెలుగై నిలిచాడు. పోరుగువారికి సాయ పడాలి అనే తత్వం కలిగిం ఆతను అనేక మార్పులు తీసుకువస్తూ గురజాడ సూక్తిని మదినిండా నింపుకొని విద్యా, వైద్యం, ఉపాధి రంగాల వైపుకు గిరిజనులను మళ్ళించాడు. ఒకవైపు తన తండ్రి రైతుల కోసం అనునిత్యం నిరీక్షించేవాడు. తాను చదువుకున్న అర్ధాన్నిస్తూ కుటుంబాన్ని అనుసరిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలవడమే కాకుండా, తాను చదివిన చదువును సార్థకం చేసేందుకు ఆ ఊరి జనం కోసం వారికి అండగా నిలుస్తూ వ్యవసాయంలో ఎన్నో విజయాలను సాధించి భవిష్యత్తు కోసం అనేక స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వం చేత ఆదర్శ రైతు అవార్డును అందుకున్నాడు. గిరిపుత్రులు విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగంల్లో ప్రాధాన్యత కల్పిస్తూ నిస్వార్థ సేవకు నిదర్శనం గా “రూప్లా నాయక్” బాసటగా నిలిచాడు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి తాను నివసిస్తున్న తండాలో ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని సంకల్పంతో ఎన్నో కష్టాలను అనుభవించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ప్రతి సమస్యకు పరిష్కారమార్గం చూపాలని అనునిత్యం ఆలోచనపరుడై వారి చదువుకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ఆయన వేసిన అడుగులు విజయవంతం అయ్యాయి. బంజారాల కుటుంబాల్లో పిల్లల చదువుల కోసం అనేక స్వచ్ఛంద సంస్థల చేత సహాయం అందించి ఉచితంగా పుస్తకాలు బ్యాగులు అందించాడు. అడవుల్లో బతుకుతున్న గిరిపుత్రుల జీవితాల్లో వెలుగుల కోసం స్వయంగా తానే సోలార్ వెలుగులను తెప్పించి సాయం అందించిన వాడు. తాగునీరు అందించి వారిగొంతులు తడిపినవాడు. బతుకు జీవుడా అంటూ గుట్టల మీద జీవనాన్ని గడుపుతున్న గిరి పుత్రుల కోసం వారి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఖరీదైన వైద్యాన్ని అందించడంలో సఫలీకృతుడయ్యాడు.




### “నేను సైతం” సేవల్లో... భర్తకు తోడుగా భార్య జ్యోతి



ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే తల్లిదండ్రులతో సైతం అడవి బాట పట్టిన వలస గుత్తి కోయే పిల్లలకు పలక, బలపం పట్టాలని నినాదాలు మధినిండా నింపుకొని తన భర్త రూప్లా నాయక్ చేతబట్టి అక్షర జ్ఞానం వైపుకు మళ్ళించిన జ్యోతి ఎన్నో విజయాలను సాధించింది. భర్త రూప్లా నాయక్ చేస్తున్న సమాజ సేవలో నేను సైతం అంటూ అతని భార్య బానోత్ జ్యోతి అడవి ప్రాంతంలో పొట్ట చేత పట్టుకొని బతుకు జీవుడా అంటూ వలస వచ్చిన గిరిజన కుటుంబాలకు బాసటగా నిలిచింది. అంగన్వాడి టీచర్ గా చదువులకు దూరమై అనాగరికత జీవితాన్ని అలవర్చుకొని అలమటిస్తున్న వారి మొకాన చిరునవ్వులు నింపిన ఘనత ఆమెకే దక్కింది. ఆమె చేసిన కటోరఅక్షర ఉద్యమంలో అనేక అవార్డులు కైవసం చేసుకుని ఎందరికో ఆదర్శప్రాయమైంది.

### సమాజహితం కోరి సేవల్లో దాటినా మైలు రాళ్లు ఎన్నో....

భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలలో నేను సైతం మీకోసం అంటూ కొన్ని కార్యక్రమాలను వివిధ దాతలు మరియు స్వచ్ఛంద సంస్థల దృష్టికి తీసుకెళ్లి చేసినటువంటి కొన్ని కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి బుర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు) లో తరగతి గదులు లేక సమరిటన్స్ ఫర్ ద నేషన్ అనే స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకువెళ్లే రూ 2 లక్షల 10వేలతో ఒక అదనపు తరగతి గదును నిర్మించడం, ఐదు డార్మెటరీలకు రూ 1 లక్షతో పెయింటింగ్ చేపించడం జరిగింది. గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల బూర్గంపాడు లో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ వారి సహకారంతో ఐ -డో ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మల్టీపర్పస్ షెడ్ ను నిర్మించడం జరిగింది. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వారి సహకారంతో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నంత పాఠశాల, బాలురు ఉన్నంత పాఠశాల బూర్గంపాడు నందు ఉన్న పాఠశాలలో బాలికలకు, బాలురుకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. మైలారం జిల్లా పరిషత్ పాఠశాల నందు చేతన ఫౌండేషన్ వారి సహకారంతో 200 మంది విద్యార్థులకు బ్యాగులు అందించడం జరిగింది. కొల్లి ఫౌండేషన్ వారి సహకారంతో మారుమూలమారుమూల ఏజెన్సీ గ్రామమైన మైలారం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించి సుమారుగా 150 మంది రోగులకు వైద్య సహాయం అందించడం జరిగింది. అలాగే కొల్లి ఫౌండేషన్ వారి సహకారంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రేగళ్లపాడుతండా, ఉయ్యాలవాడ, కొత్తూరు ఈ మూడు పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ అందించడం జరిగింది.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్ , సూర్య (మేజర్ న్యూస్ )-** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు 75వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని అన్నారు. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పనాధికారి శ్రీ రామ్,సీపీఓ సంజీవరావు,బీసీ సంక్షేమ అధికారి ఇందిర,వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు : ఎస్పీ రోహిత్ రాజు

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య(మేజర్ న్యూస్) -** కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని,నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని ప్రతి నెల జరిగే నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు . మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు సత్వరమే స్పందించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు , సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి ,జిల్లాలోని సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

